**Eenadu**

# ఆగస్టు 24 నుంచి డీఎస్సీ



## పరీక్షలు ఆన్‌లైన్‌లో

- 10,351 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ
- జులై 6న నోటిఫికేషన్
- నేటి నుంచి 19 వరకు రెండో టెట్
- 113 కేంద్రాల్లో పరీక్ష
- వెంటనే మార్కుల వెల్లడి
- మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడి

ఈనాడు డిజిటల్ – విశాఖపట్నం

రాష్ట్రంలో 10,351 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ఆగస్టు 24 నుంచి 26 వరకు ఆన్‌లైన్‌లో డీఎస్సీ-2018 పరీక్షలు నిర్వహించడానికి సిద్ధమవుతున్నట్లు రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. శనివారం విశాఖలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈసారి పరీక్షల నిర్వహణను ఏపీపీఎస్సీకి అప్పజెప్పినట్లు చెప్పారు. ఈ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం రాగానే ఏపీపీఎస్సీ అధికారికంగా షెడ్యూల్‌ను ప్రకటిస్తుందన్నారు. పరీక్షలు ఆన్‌లైన్‌లోనే ఉంటాయన్నారు. పిల్లలకు సంగీతం, నృత్యం నేర్పించడానికి వీలుగా ఆయా పోస్టులను తొలిసారిగా భర్తీచేస్తున్నట్లు గుర్తుచేశారు. ఈసారి ఉపాధ్యాయులుగా

(మిగతా 11లో)

# ఆగస్టు 24 నుంచి డీఎస్సీ

(మొదటి పేజీ తరువాయి)

ఎంపికైన వారితో ముఖ్యమంత్రి నేరుగా సమీక్షించి ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావాన్ని తెలియజేసేలా ప్రతిజ్ఞ చేయిస్తారని చెప్పారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి సర్కారు ఇప్పటికే జిల్లాల వారీగా ఖాళీల వివరాలను సేకరించింది. 2014 జూన్ 1 నుంచి 2018 మార్చి 31 వరకు ఉన్న ఖాళీలను ఆగస్టులో నిర్వహించబోయే డీఎస్సీ-2018 ద్వారా భర్తీ చేయనున్నారు. పురపాలిక, మోడల్ పాఠశాలల్లో ఖాళీలతో పాటు గతంలో కొన్ని పోస్టులను అప్‌గ్రేడ్ చేయడం ద్వారా ఏర్పడిన కొత్త ఖాళీలను వేరుగా చూపించారు. వీటినీ జిల్లాల వారీగా విభజించి త్వరలోనే అధికారిక డీఎస్సీ ప్రకటనలో పూర్తిస్థాయిలో ఖాళీలను చూపించే అవకాశం ఉంది.

**మొత్తం ఖాళీలు ఇలా..**

| | |
|---|---|
| జడ్పీ/ప్రభుత్వ | : 4,626 |
| పురపాలికల్లో | : 1,448 |
| మోడల్ పాఠశాలలు | : 929 |
| కొత్తగా సృష్టించిన ఖాళీలు | : 3,290 |
| సంగీతం | : 58 |
| మొత్తం | : 10,351 |

### షెడ్యూల్ ఇదే..

**నోటిఫికేషన్ విడుదల:** 6.7.18

**భర్తీ చేసే పోస్టులు:** స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలు, లాంగ్వేజి పండిట్లు, సంగీత, నృత్య టీచర్లు, పీఈటీలు, మోడల్ స్కూల్ టీచర్లు.

**ఫీజుల చెల్లింపు:** 6.7.18 నుంచి 8.7.18 వరకు.

**దరఖాస్తు సమర్పణ ఆన్‌లైన్‌లో:** 7.7.18 నుంచి 9.8.18 వరకు

**నమూనా పరీక్షలు:** 1.8.18 నుంచి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి.

**హాల్ టిక్కెట్ల డౌన్‌లోడ్:** 15.8.18 నుంచి

**పరీక్ష:** 24.8.18 నుంచి 26.8.18 **ప్రాథమిక కీ విడుదల:** 27.8.18

**అభ్యంతరాలుంటే:** 27.8.18 నుంచి 7.9.18 వరకు

**తుది కీ విడుదల:** 10.9.18 **ఫలితాల ప్రకటన:** 15.9.18